MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన **అంకుశం**

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 306 | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-


# లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

- వాటిని పీపీపీ మోడల్‌లో అభివృద్ధికి చర్యలు
- విజయవాడ, తిరుపతిలో మల్టీ పర్పస్ కాంప్లెక్స్ ల నిర్మాణం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**


లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ సలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై -

మిగతా3లో

## రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే

# ఖబడ్దార్

- కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారు
- దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశాం
- రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నాం
- "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం
- యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో ఎరువుల లభ్యతపై సీఎం మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశామని, రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ ఎరువులపై విష ప్రచారం చేస్తోందని

- మిగతా3లో

## ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని

# నడుపుతారా?



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

"చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు.. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతా రా?" అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. "మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. -

మిగతా3లో

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో

# ఏపీ చేనేత వస్త్రాలు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అనంతపురం**

చేనేత వస్త్రాలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జియో మార్ట్‌లలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈమేరకు ఆయా సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల వినియోగదారులకు నేరుగా వారి ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. సీఎం చంద్రబాబు నాయుడు నేతత్వంలోని కూటమి ప్రభు త్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభ మైంది. నేతన్నల అభివద్ధికి ఒకవైపు సం క్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభు త్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలో నూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది.

- మిగతా3లో




## ఆర్డీటీకి పట్టిన గ్రహనాన్ని

# తప్పించండి

- ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణానిలిపివేతతో ఆర్థిక కష్టాలు
- ఆర్డీటీ కార్యకలాపాలు ఆగిపోగక ముందే కేంద్రం స్పందించాలి
- ఆర్డీటీకి అండగా 'అనంత'లో న్యాయవాదుల భారీ ర్యాలీ
- రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్




**(అంకుశం ప్రతినిధి,అనంతపురం, సెప్టెంబర్ 3):**

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశాలనుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడంతో ఆర్డీటీ ద్వారా చేపట్టే కార్యకలాపాలు ఆగిపోయే పరిస్థితి నెలకొంది. కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల ఆర్డీటీ ఎఫ్‌సీ (ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఖాతాల్లో ఉన్న నిధులను వినియోగించడానికి వీలులేకుండా పోయింది. దీంతో ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్డీటీ ఆధ్వర్యంలో పేదలకు అందుతున్న విద్య, వైద్యం, స్వయంఉపాధి కార్యక్రమాలు నిలిచిపోనున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆలస్యం లేకుండా

- మిగతా2లో







# రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం. యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. త్వరలో 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. నాలుగేళ్లలో సగటున 36.71లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడాలనుకున్నాం. గత పదిరోజుల్లో 25వేల మె.ట యూరియా పంపిణీ చేశాం. మరో పది రోజుల్లో 44,580 మె.ట యూరియా వస్తోంది. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించాం. ఆధార్ ద్వారా ఎవరికెంత యూరియా కావాలో పంపిణీ చేస్తాం. ఎరువుల అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. రాష్ట్రంలో నేర్థులు ఎక్కువయ్యారు. కృష్ణా జిల్లాలో యూరియా లారీని వైకాపా నేత అడ్డుకొని వివాదం చేశాడు. రైతుల ముసుగులో వైకాపా కార్యకర్తలు రాజకీయాలు చేస్తే ఖబడ్దార్. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారని ఎవరు చెప్పారు?ప్లాంట్ సమర్థతను పెంచడానికి కొన్ని సర్వీసులను ఔట్‌సోర్సింగ్ చేస్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.12వేల కోట్లు నిధులు వచ్చాయి. ఔట్‌సోర్సింగ్ నెపంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఫేక్ రాజకీయాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. సామాజిక మాధ్యమాల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించం.




ఎరువుల కొరత ఉందని చెబితే.. అక్కడికి నేనే వెళ్తా. నిజంగా యూరియా కొరత ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం. యూరియా కొరత లేకున్నా దుష్ప్రచారం చేస్తే జైలులో వేస్తాం.

ప్రతిపక్ష హోదా అడగడానికి వైకాపాకు బుద్ధి ఉందా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేము కాదు.. ప్రజలు. వాళ్ల అరాచకాలు చూసి.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గులకరాయి, గుండెపోటు, కోడికత్తి డ్రామా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజా సమస్యలపై శ్రద్ధ ఉంటే.. అందుకు అనుగుణంగా పనిచేయాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అదొక ఫేక్ పార్టీ.. ఆ మాట అన్నది అందుకే..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఒక ఫేక్ పార్టీ అని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక ప్రభుత్వాలు, అనేక నాయకులు, ముఖ్యమంత్రులను చూశానని.. కానీ ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదన్నారు. వైసీపీ ఒక ఫేక్ పార్టీ అని, నేరాలను నమ్మకున్న ఆ పార్టీ.. నిత్యం విషప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. అందుకనే తాను వైసీపీని విషవృక్షం అని పిలుస్తున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది పంట పొలాల్లో ఫెర్టిలైజర్ వినియోగాన్ని కాస్త తగ్గించి.. 33 లక్షల మెట్రిక్ టన్నులు వాడేలా చూస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం ఒక టార్గెట్ పెట్టుకుని.. అన్ని జిల్లాలో ఎరువులు అందిస్తోందన్నారు. జిల్లాల వారీగా అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ వివరాలను వెల్లడిస్తున్నామని తెలిపారు. 94892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్‌కి సంబంధించి 81750 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది రైతులు యూరియాను అత్యధికంగా వాడారని, రెండు పంటలు వేయడంతో యూరియా వాడకం పెరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

# ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా?

-మొదటిపేజీ తరువాయి

మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరో వైపు ప్రైవేటు వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. %ూాజూ%లకు, %=దీఖ%లకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో %=దీఖ%ల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే సప్లైచేశాం. %ూాజూ%ల ద్వారా మార్కెట్ రేటు కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్ల కోసం కాదా? ..మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. ..క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు.

..ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది.



..మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. "మేం ఏర్పాటు చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. పంటలు, వాటికి లభిస్తున్న ధరలపై రియల్‌టైం డేటా ను మూలనపడేశారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకేల వ్యవస్థను నాశనం శారు. ఉచిత పంటలబీమా కు పాతరవేశారు. . మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే.

%..ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ" అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా






నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆర్డీటీకి పట్టిన గ్రహానాన్ని తప్పించండి

-మొదటిపేజీ తరువాయి

ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన అనంతపురంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించడంలో ఆలస్యమై సంస్థలో పని చేస్తున్న దాదాపు 5 వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోవడమే కాకుండా కరువు ప్రాంత ప్రజలు ఎంతో నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రభాకర్, గోపాల్, నరసింహారెడ్డి, నాగరాజు, రాజారెడ్డి, పద్మలత, ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో ఏపీ చేనేత వస్త్రాలు

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు.

## లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

-మొదటిపేజీ తరువాయి

సమీక్షలో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

**విశాఖపట్నం:** ప్రజాధనంతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాఖ (పిచ్చి ఆసుపత్రి)గా మార్చాలని గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతి రాజు సలహా ఇచ్చారు. క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడారు. "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాను. అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు. కానీ, గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది. అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది. ఈ ప్యాలెస్‌ను ఏం చేయాలని ప్రభుత్వం ప్రజలను అడుగుతోంది. దానిని పిచ్చి ఆసుపత్రి చేస్తే మంచిదని నా ఉచిత సలహా. కనీసం దానిని కట్టిన దుర్మార్గులకి ఆ సముద్ర గాలి తగులుతుంది. ఆ భవనాల ద్వారా ఎలాంటి ఆదాయం రాదు. ప్రజాధనాన్ని ప్రజా హితం కోసం వాడాలి. మన అందరినీ ఇబ్బంది పెట్టారు. మనో ధైర్యంతో నిలబడాలి.. లొంగిపోకూడదు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలిన వారికి మనమేం విలువ ఇస్తున్నామో ఆలోచించాలి. మన వీర సైనికులు ప్రపంచానికి మన సత్తా చూపించారు. అన్ని దేశాలకు ఒక పాఠం నేర్పించాం" అని అశోక్‌గజపతిరాజు అన్నారు.

## జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల

# అనంతలో సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభ

## - ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ బండారు శ్రావణి శ్రీమూడు పార్టీల కీలక నాయకులు, ఎమ్మెల్యేలు**





అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ ద్యేయంగా ప్రభుత్వం పని చేసిందని అన్ని వివరాలు ప్రజలకు వివరిస్తారని కాల్వ శ్రీనివాసులు అన్నారురాష్ట్రంలో 164 స్థానాలతో అధికారంలో రావడం ఒక చరిత్ర అయితే 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇంకో చరిత్ర అని.. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి, పరిటాల శ్రీరామ్ అన్నారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను అనంతపురంలో జరగనుండగా ఇందుకు సంబంధించిన సభాస్థలికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నేతలు రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 15 నెలల్లో 5 కీలక హామీలు నెరవేర్చమన్నారు. ఇంకో హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో నెరవేర్చిన హామీలను ఏడాది గడవకముందే నెరవేర్చడం అన్నది అత్యంత సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. జగన్ విధ్వంసకర పాలనలో పది లక్షల కోట్లు అప్పులు మిగిల్చిపోతే.. దానిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఊహించని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మరో 15 సంవత్సరాలు ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు కూడా భావిస్తున్నారన్నారు. 15 నెలల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అందుకే ప్రజలంతా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటున్నారన్నారు. ఈనెల 10న బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మొత్తం 3.50లక్షల మంది ఈ సభకు హాజరయ్యేలా ప్రణాళికలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చి.. ఆ సంతోషాన్ని పంచుకునేందుకు సక్సెస్ మీట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గతంలో మూడు పార్టీ కలిసి మంచి విజయాన్ని సాధించామని.. ఇప్పుడు హామీల అమలుపై మేమంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పండుగలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగా మా పార్టీలు కలిసి సుపరిపాలన అందిస్తామని.. ఇప్పుడు చెప్పిన ప్రకారమే అది చేసి చూపిస్తున్నామన్నారు. మరో 15ఏళ్ల పాటు ఈ ఐక్యత ఉంటుందని.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళీధర్, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, మాజీ ఎంపీ సైఫుల్లా, టిడిపి రాష్ట్ర నాయకులు ఆలం నరసానాయుడు, సింగవరం రవి, జిరయతి గౌస్ మోద్దిన్, టిడిపి జిల్లా నాయకులు సరిపూటి రమణ, కోణంకి గంగారం, సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహ్మద్, రాజారావు, సరళ, కుంచెపు వెంకటేష్, దలవాయి వెంకటనారాయణ, సంగా తేజస్విని టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాల్లో చిన్న పిల్లలను తీసుకువెళితే కఠిన చర్యలుతీసుకుంటాం-డిఎస్పీ రఘువీర్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** గణేష్ నిమజ్జనాలు సందర్భంగా చిన్నపిల్లలను వెంట తీసుకువెళితే కమిటీ నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ తెలిపారు. ఎన్.కే న్యూస్ తో ఆయన బుధవారం మాట్లాడుతూ గోదావరి, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలకు నిమజ్జనాల్లో ప్రవేశం లేదన్నారు. అలాగే డిజె, అసభ్యకర నృత్యాలకు అనుమతి లేదన్నారు. వీటిని ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గొల్లల మామిడాడ లో శ్రీ వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:**పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం,మధ్య విధి రామాలయంలో వినాయక చవితి నవ రాత్రి సందర్భంగా సందర్భంగా స్వామి వార్లను దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎన్ డి ఏ నాయకులు,గొల్లల మామిడాడ గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలుకల నిర్మూలనపై అవగాహన రైతులకు సదస్సు నిర్వహించిన అధికారులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** రామచంద్రపురం మండలం అన్ని రైతు సేవ కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రైతులందరికీ బ్రోమోడయోలిన్ మందును 100 గ్రాముల విషపు ఎర తయారీకీ 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందు, 2 గ్రాముల నూనె కలిపి 10 గ్రాముల చొప్పున పొట్లాలు పెట్టడం చూపించడం జరిగింది. రైతులకు ఎలకల వలన కలిగే నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి వారు వివరించడం జరిగింది. రైతులందరూ సామూహికంగా పెట్టడం వల్ల ఎలుక ల బెడదను అరికట్టవచ్చు. ఎలకల జీవితకాలం 12 నుండి 18 నెలలు మాత్రమే జీవించి ఉంటుంది. ఎలుకల మూడు నెలల వయసు నుండి పిల్లల్ని కనటం ప్రారంభిస్తాయి. ఒక ఎలుక సంవత్సర కాలంలో 10 కిలోల ఆహార ధాన్యాన్ని తింటుంది. 100 కిలోల ధాన్యాన్ని కలుషితం చేసి పాడు చేస్తాయి. ఎలుక పండ్లు రోజుకో 0.4 ఎమ్ ఎమ్ పెరుగుతుంది. ఇలా నిత్యం పెరుగుతూ పోతే ఆ దంతాలు కపాలాన్ని చీల్చుకుపోవడం వలన ఎలుక మరణిస్తుంది. కావున దంతాల పెరుగుదలను అరికట్టడానికి ఎలుకలు వాటికి ఎదురైన ప్రతి వస్తువును కొరుకుతాయి. ఎలుకలు పంట విత్తనం విత్తినప్పటి నుండి పంట కోసే వరకు , ముఖ్యంగా పంట అమ్మే వరకు ఎలుక వలన నష్టం జరుగుతూ ఉంటుంది , పంట వెదజలినప్పుడు విత్తనాలను, పెరిగిన పంట పెరిగే దశలో మొక్కలను , ఇలా ప్రతి దశలోని వాటి యొక్క నష్టాన్ని చూస్తూ ఉంటామని ఎలుకలు నీటిమట్టానికి పై భాగంలో 45 డిగ్రీల కోణంలో ఏటవాలుగా కత్తిరించడం జరుగుతుందని, ఇవి పొలానికి లోపల భాగంలో పిలకలను, దుబ్బులను , కత్తిరిస్తాయని గింజ పాలు పోసుకునే దశ నుండి కంకులు కట్టుబడి వరి పంట తయారేవరకు వీటి యొక్క వృద్ధితి అధికంగా ఉంటుందని , వరి పొలంలో ముఖ్యంగా చిట్టెలుక, పొలం ఎలుక ,చిన్న పందికొక్కు , పెద్ద పందికొక్కు ఎక్కువ నష్టాన్ని కలుగ చేస్తాయని ఇవి ఎక్కువగా వాటి యొక్క ఎలుక దంతాలు పెరగకుండా ఉండడానికి అధికంగా నష్టం కలిగిస్తాయని ఎలుకలు సుమారు ఒక సంవత్సరం కాలం జీవిస్తాయని, ఇది సంవత్సరానికి రెండు సార్లు పిల్లలు కనే శక్తి ఉందని , సుమారు ఒక కానుపుకి 2-21 పిల్లలు కంటుందని, వీటికి వాసన, వినికిడి శక్తి ఎక్కువ ఎక్కువగా ఉన్నందున సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి వీటిని నిర్మూలన చేయాలని ,ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంక్షేమం కోసం కృషి

**సత్య సాయి జిల్లా అధ్యక్షులు వంట రమేష్**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 3:** వాల్మీకి సంక్షేమం కోసం తాను కృషి చేస్తున్నట్లు సత్య సాయి జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు వంట రమేష్ పేర్కొన్నారు బీసీ ఏ నుండి ఎస్ టి లో మార్చాలన్న ప్రతి పాదన పరిశీలించి న్యాయం చేయాలని వాల్మీకి సంఘం సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేశారు.వాల్మీకి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడ తామన్నారు.

## మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోండి


**- ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు చేపట్టండి**

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 3:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ పర్వదినం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు ఆదేశించారు. పోలీసు అధికారులు శాంతి కమిటీల సమావేశాలు నిర్వహించి మతసామరస్యంతో పండుగ మరియు ర్యాలీ కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినాన ముస్లిం సోదరులు నిర్వహించే ర్యాలీలు, ఊరేగింపులు జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. మసీదులు, దర్గాలు వంటి పవిత్ర స్థలాల వద్ద ముందుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలు శాంతియుతంగా పండుగను జరుపుకునేలా చూడాలని...ముస్లిం సోదరులు సహకరించి పోలీసులు ఇచ్చే సూచనలు పాటించాలని కోరారు.

## కామేపల్లి పోలేరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి



**కనిగిరి సెప్టెంబర్ 3 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, రెండవ ఎంపిటిసి సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బుధవారం ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన కామేపల్లి పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఆకు పాటి వెంకటేష్ మిత్ర బృందాన్ని ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకు పాటి వెంకటేష్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనంతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని పేర్కొన్నారు.

## రక్తదానం చేసిన బి సి సంఘం అధ్యక్షులు బి. సి. మల్లన్న



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 3:** రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం లో నిర్వహించిన రక్త దాన శిబిరం విజయవంతం అయిందని ధర్మవరం జనసేన నాయకులు25 వార్డు ఇంచార్జి మరియూ బి సి సంఘం అధ్యక్షులు బి సి మల్లన్న బుధవారం తెలియజేసారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ధర్మవరం జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధు సూదన్ రెడ్డి తదితరులు అందరికీ ఆయన తన కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆనాడు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎదిరించి ఒంటి చేత్తో పార్టీ నిలబెట్టిన దమ్మున్న రెడ్డినాయకుడు రాజశేఖరరెడ్డి

### - రైతులు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జననేత వైఎస్ఆర్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** అనపర్తి నియోజకవర్గంలో పీరా రామచంద్రాపురం, పులగుర్త, పొలమూరు,కాపవరం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్థంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ ...రైతులు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా పేదల కోసం అన్నదానం, బియ్యం పంపిణీ, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజానాయకుడి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ...విశిష్ట సేవలు అందించిన నేతగా రైతులు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నేత, పారే నీటిలో ఆయన రూపమే కనిపిస్తుంది...లక్షలాది గుండెల్లో ఆయన పేరు వినిపిస్తోంది...ఒక్కో పథకం ఓ చరిత్రగా సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన నేతగా నిరంతరం గుర్తుండే నేత భౌతికంగా దూరమై 16 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన తూర్పు డెల్టా ప్రాంతరైతులు ఈ కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా కన్వీనర్ కోనాల వెంకట సాయి రామా రెడ్డి పాల్గొన్నారు. పీరా రామచంద్రపురం గ్రామంలో నాడు జగనన్న చేతులు మీదుగా ఆవిష్కరించిన వైయస్సార్ విగ్రహంవద్ద వర్ధంతి సందర్భంగా రైతులు ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బిక్కవోలు మండలం కాపవరం సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, కాపవరం వైసిపి శ్రేణులు, అనపర్తి మండలం వాణిజ్య విభాగం కన్వీనర్ పడాల శ్రీనివాసరెడ్డి(జగన్), బూత్ కన్వీనర్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, అనపర్తి మండలం ఎస్సి సెల్ కన్వీనర్ పులపకూరు గంగరాజు, గ్రామ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, 52 బూత్ కన్వీనర్ చిర్ల బస్విరెడ్డి ,53 బూత్ కన్వీనర్ నల్లమిల్లి వెంకటరెడ్డి ,తాడి సీతారామా రెడ్డి, యూత్ కన్వీనర్ తాడి సుధాకర్ రెడ్డి , నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి ,దమయంతిగారి వెంకన్న, కొవ్వూరి వీర రాఘవరెడ్డి , కర్రి భాస్కర్ రెడ్డి, చిర్ల సత్యనారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, వైయస్సార్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నారాపుర వేంకటేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్3:** కడప జిల్లా జమ్మలమడుగులోని శ్రీ నారాపుర శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, యాగశాలలో పుణ్యాహవచనం, కుంభ ఆరాధన, ప్రధాన హెూమములు జరిగాయి. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. మూలవర్తకు, ఉత్సవర్లకు, విష్వక్సేన, ద్వారపాలకులు, భాష్యకార్లు, గరుడాళ్వార్, బలిపీఠం ధ్వజస్తంభం, ప్రధాన కుంభానికి, పరివార దేవతలకు పవిత్రాలు సమర్పించారు. ధ్వారాతోరణ ధ్వజకుంభ ఆరాధన, పవిత్ర హెూమాలు, నివేదన, బలిహరన, శాత్తుమొర, ప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్

- మౌలిక సదుపాయాలు కల్పిస్తాం- మెరుగైన పాలన అందిస్తాం

- అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం - మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** రాష్ట్రంలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం నిధులు వెచ్చించి విశేషంగా కృషి చేస్తుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడటంతో పాటు పట్టణాలు, గ్రామాలు మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలో 20 అభివృద్ధి పనులకు గాను మంజూరైన రూ. 1.89 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పైప్ లైన్లు తదితర అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కెవిఆర్ రాజు, వైస్ చైర్మన్ శివాజీ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ అధికారుల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. స్థానిక 3వ వార్డులో 10 లక్షల 59 వేల అభివృద్ధి పనులు, 4వ వార్డ్ లో 7.74 లక్షల నిధులతో, 8వ వార్డులో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల 93 వేల నిధులతో, 5వ వార్డులో 5 లక్షలతో, 6వ వార్డులో 12 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఇతర అధికారులతో భూమి పూజ కార్యక్రమం కొనసాగించారు. 13 వ వార్డులో 11.45 లక్షలు నిధులు, 10 వ వార్డు లో 3. 61 లక్షలు, 9 వార్డులో 3.80 లక్షలు, 16 వ వార్డులో సీసీ రోడ్డు, పైపులైన్ కోసం 13 లక్షలు, అలాగే 17 వార్డులో 4 లక్షల 98 వేలు, 20 వ వార్డులో 12.5 లక్షలు, 19 వార్డులో 15 లక్షలుతో,24 వార్డులో 14.31 లక్షలు,28 వార్డ్ లో 19 లక్షలు, 23వ వార్డులో 4.3 లక్షలు, అదే వార్డులో వాటర్ డ్రైన్ కోసం మరో 5 లక్షలు, 26 వార్డులో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం 15 లక్షలు, 27వ వార్డులో 5 లక్షలతో సిసి రోడ్డు మొత్తం వెరసి రూ. 1.89 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పేర్కొన్నారు. కూటమి ఏడాది పాలనలో సుమారు రూ.1200 కోట్లు వెచ్చించి గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ నిధుల ద్వారా రామచంద్రపురం నియోజవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ దీనావస్థకు చేరుకున్నాయని, అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఏడాది కాలంలోనే రూ.125 కోట్లు నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఒక్క రామచంద్రపురం పట్టణంలోనే సుమారు 5 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా సాగిస్తామన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శివాజీ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఈలు సునీల్, ప్రభాకర్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, చందమామ వాసు, ఫణి తేజ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత క్రీడాకారులుగా ఎదగాలి ....









- క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన...

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి,

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం, సెప్టెంబర్ 3:-** క్రీడాస్ఫూర్తితో ఆటలుఆడాలని భవిష్యత్తు కాలంలో భారత క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. సూచించారు. స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం ఉదయం జరిగిన ఏ సి ఏ అండర్ - 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడా జట్ల మధ్య నిర్వహించిన మ్యాచ్ కు టాస్ ద్వారా టోర్నీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ క్రీడాకారులనుఉద్దేశించి మాట్లాడుతూ అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో భవిష్యత్తు భారతదేశ క్రీడాకారులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి . ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్- 19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం తనకుఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని క్రీడలకు అనంతపూర్ ఆర్ డి టి చాలా గర్వకారణం అని కొనియాడారు. అనంతపురం వేదికగా దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీని విజయవంతంగా గతఏడాది నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. క్రీడాకారులకు ఈ టోర్నీ ఎంతో దోహదం చేస్తుందని తమ క్రీడా ప్రతిభ పటావాలతో రాణించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతో అవకాశాలు ఉంటాయన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును





మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్రికెట్ తో తనకు చాలా అనుబంధం ఉందని అంతేగాక తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని తాను కూడా విజయవాడ వేదికగా జరిగిన ఐఎఎస్ క్రికెట్ లీగ్ పోటీలలో తమ జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రీడాకారులకు ఇదో మంచి అవకాశమని ఇందులో బాగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.ప్రస్తుత తరుణంలో యువతతో పాటు ఇతరులు కూడా క్రీలాపట్ల ఆసక్తి కలిగిఉండి ఆయాక్రీడల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యువత దురవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానోతోడ్పడతాయన్నారు. క్రీడల నుంచే గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమ లింగారెడ్డి, ఏ సి ఏ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అచ్యుతారావు, సెలెక్టర్ లీలా మోహన్ రెడ్డి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ రంజీ ప్లేయర్ సురేష్, మాజీ కార్యదర్శులు రామలింగారెడ్డి, డిఆర్ ప్రసన్న ఎడిసిఎ నెంబర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, విజయ్ కుమార్, మొహమ్మద్ రఫీ, సర్దార్ డిసిసిఐ లెవెల్ టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు కమలాకర్ నాయుడు ,కోచ్ లు ఆర్ కుమార్ నరేష్ ఆర్ ప్రవీణ్ , ఇనాయకుల్లా మ్యాచ్ అఫీషియల్స్ అన్సర్, ఖాన్ ,సాయిరాం, సుదర్శన్, అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో ఏపీలో సుపరిపాలన.

- ఇదే సమన్వయంతో ఏపీలో మరో 20 ఏళ్లు కూటమి పాలన ఖాయం

- కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ 3 :**రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు పాలనలో సుపరిపాలన కొనసాగుతున్నదని సంక్షేమ రాజ్యం వచ్చినదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారునరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సమిష్టి నాయకత్వంతోనే ఆంధ్ర ప్రదేశ్ లో వైసిపి 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కూల్చివేతల తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కూటమి పార్టీల నాయకుల సమిష్టి కృషితో ఆంధ్ర ప్రదేశ్లో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడి సమగ్ర అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. కూటమి పార్టీల కార్యకర్తలకు ఎంతో నమ్మకం నాయకత్వంతో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా బిజెపి జనసేన టిడిపి సహకారంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా పనిచేసే నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో బిజెపి జనసేనకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ , రాష్ట్ర సాగునీటి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ జయరాం ,శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతా దామోదర్, పూల గోవర్ధన్ తలారి పెద్దన్న , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎస్పీ జగదీష్





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 3:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తారీఖున పర్యటించనున్నారు అనంతపురంలో చంద్రబాబు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా ఎస్పీ పి జగదీష్ ఇతర రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పరిశీలించారులి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్, ఇంద్రప్రస్థ వద్ద బుధవారం సాయంత్రం ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంటూరు మేయర్ కోవెలమూడి నాని, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- : జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. జిల్లా ఎస్పీ జగదీష్ లకు ముఖ్యమంత్రి ఆదేశం



**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 03 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి బుధవారం సాయంత్రం యూరియా సరఫరా మరియు డిమాండ్ పై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట రైతు సేవ కేంద్రాలలో యూరియా స్టాక్ ను సిద్ధంగా ఉంచాలన్నారు. పంట సాగును బట్టి ఎక్కడ అవసరమో అక్కడ యూరియాను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అధికారులు మైక్రో ప్లానింగ్ తయారు చేసుకోవాలన్నారు. రైతులు యూరియాను అనవసరంగా ఎక్కువ వాడకుండా చూడాలని, యూరియా వాడకంపై రైతులకు శాఖ పరంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు అవసరానికి మించి ఎక్కువగా కొనుగోలు చేయరాదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. సరిహద్దు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యూరియా అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియా కొరత ఎక్కడ రాకూడదన్నారు.

## సౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 3:** అన్నమయ్య జిల్లా నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, యాగశాలలో పుణ్యాహవచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు జరిగాయి. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. మూలవర్తకు, ఉత్సవర్లకు, విష్వక్సేన, ద్వారపాలకులు, భాష్యకార్లు, గరుడాళ్వార్, బలిపీఠం ధ్వజస్తంభం, ప్రధాన కుంభానికి, పరివార దేవతలకు పవిత్రాలు సమర్పించారు. అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్లు దిలీప్ ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 3:**టీటీడీకి బుధవారం ఉదయం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఈవో శ్రీ గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామక్రిష్ణ, తిరుమల డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.